రాగం: రీతిగౌళ

తాళం: ఆది

మనసిజగురు డితడో మరియు గలడో వేద-
వినుతు డీతడుగాక వేరొకడు గలడో

1. అందరికి నితడెపో అంతరాత్ము డనుచు
నందు రితడో మరియు నవల నొకడో
నందకధరుడు జగన్నాధు డచ్చుతుడు గో-
విందు డీతడుగాక వేరొకడు గలడో

2. పంకజభవాదులకు బరదైవ మీతడని
అంకింతు రితడో అధికుడొకడో
శాంకరీస్తోత్రములు సతతమును గైకొనెడి
వేంకటవిభుడో కాక వేరొకడు గలడో